

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**- మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదుల ను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, ఏప్రిల్ 12,ప్రభాత వార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 58.956 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 350, పెన్నా డెల్టా 0 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం97.855 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నాడు ఎన్టీఆర్ ఆస్తి హక్కు-నేడు మోడి, బాబు చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు

- పార్లమెంటులో నారీ శక్తి వందన్ అధినియం బిల్లు ప్రవేశపెట్టనున్న ప్రధాని మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి పార్టీల పెద్దలకు ధన్యవాదాలు
- మహిళా రిజర్వేషన్ బిల్లు భారతదేశ చరిత్రలో చారిత్రక ఘట్టం
- స్థానిక సంస్థల మహిళా ప్రజా ప్రతినిధులు తమ పాలనా దక్షతతో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నారు
- చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగడం దేశాభివృద్ధికి శుభపరిణామం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత యిస్తోందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కేంద్రంలోని ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు చట్టసభల్లో 33% శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నారీ శక్తి వందన్ అధినియం బిల్లు పెట్టనున్న నేపథ్యంలో తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన మహిళా నాయకులతో కలిసి నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ**

మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలన్న ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయాన్ని భారతదేశ చరిత్రలో చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు.

- గతంలో నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి హక్కు కల్పించి విప్లవాత్మక మార్పుకు నాంది పలికారని అదే బాటలో చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేశారని ఆమె గుర్తుచేశారు. స్థానిక సంస్థలు, ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 33% శాతం రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రశంసించారు.
- దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ భారత పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ద్వారా సర్పంచులుగా, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు ఛైర్మెన్లుగా ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులు తమ పాలనా దక్షతతో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. పరిమిత వనరులతో కుటుంబాన్ని నడిపే నేర్పు ఉన్న మహిళలు, ప్రభుత్వ వనరులను కూడా వృధా కాకుండా ప్రజా ప్రయోజనాలకు మళ్లించడంలో మేటి అని నిరూపిస్తున్నారని అన్నారు. నెల్లూరు జిల్లాలో సారా ఉద్యమాన్ని నడిపిన దోబగుంట రోశమ్మ స్ఫూర్తితో మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తుచేశారు. చట్టసభల్లో మహిళలు ఉంటే అట్టడుగు వర్గాల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు కేవలం ఓటర్లుగానే కాకుండా దేశ గమ్యాన్ని మార్చే నాయకులుగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగడం దేశాభివృద్ధికి శుభపరిణామమని పేర్కొంటూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## కన్నుల పండుగగా సంగమేశ్వరుని రధోత్సవం



**సంగం ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వరుని రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పుణ్యాహవచనం,వాస్తుపూజ, రథంగహోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆలయం వద్ద నుండి రథోత్సవ ప్రారంభం అయింది. భక్తులు ఎండి తీవ్రత ను సైతం లెక్క చేయకుండా రథాన్ని లాగారు. భక్తులు పెద్దఎత్తున రథోత్సవంలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తుల సేద తీర్చారు. గుమ్మడి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉభయకర్తలుగా కోటు రమణారెడ్డి బ్రదర్స్, కుటుంబసభ్యులు వ్యవహారించారు. కమీటి వారు పర్యవేక్షించారు



## మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు 15వ తేది వైయస్ జగన్ రాక

**..కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**



**కావలి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త** మత్స్యకారులకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో 15వ తేది కావలి నియోజకవర్గంలోనిజువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి రావడం జరుగుతుందని కావలి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం ఆయన తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకార నేతలతో కలిసి మాట్లాడారు.మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 15వ తేది జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్‌ను 70 ఎకరాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ భూములలో 29.5 ఎకరములను సాగర్ డిఫెన్స్‌కు కేటాయించడం జరిగిందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సాగర్ ఢిపెన్స్‌కు మరి ఎక్కడైనా ఎంత భూమినైనా కేటాయించాలి కానీ ఫిషింగ్ హార్బర్‌కు కేటాయించిన భూములను కేటాయించడం ఎమిటని ఆని ప్రశ్నించారు. తీరంలో వున్న తమిళనాడు బోట్లును అపహరించుకుని పోయినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తీసుకువెళ్ళిన బోట్లను యధా ప్రకారం అక్కడ పెట్టినట్లయితేనే మత్స్యకారులకు భరోసా కల్పించిన వారైతారని అన్నారు. ప్రభుత్వం ఎన్నో గస్తీలు నిర్వహించిన ఈ విధంగా జరగుతున్నాయి అంటే గస్తీల మీద ఎంత నమ్మకం వుందో మత్స్యకారులకు అర్ధమైతుందన్నారు. ఈ ఫిషింగ్ హార్బర్ వలన ఎంతో మంది మత్స్యకారులు వలసలు వెల్లకుండా ఇక్కడే జీవనం సాగిస్తున్నారన్నారు. అలాంటీ ఫిషింగ్ హార్బర్ లోకి మత్స్యకారులు రానున్న రోజుల్లో వెల్లాలంటే అనేక అంక్షలు విధంచడం జరుగుతుందన్నారు.ఫిష్ హార్బర్‌లో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాన్ని వైయస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెల్లడం జరిగిందనఇ ఆయన వెంటనే వస్తున్నారని చెప్పడం సంతోషంగా వుందన్నారు. మత్స్యకారులకు కేటాయించిన ఏ ఒక్క ఫిషింగ్ హార్బర్‌ను ప్రవేటు పరం చేయడానికి మత్స్యకారులు కాని వైసిపి పార్టీ కాని సమ్మతంగా లేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మత్స్యకారులందరూ దురాయి వేసుకోని వస్తామని చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా మాజీ మంత్రులు, మజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు రావడం జరుగుతుందని తెలియజేశారు. నా ద్వారా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ద్వారా కావలి నియోజకవర్గంలోని కాపులకు, మత్స్యకార నేతలకు, మత్స్యకారులకు ఆహ్వానం తెలపడం జరిగిందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి మండల వైఎస్సార్‌సీపి అధ్యక్షులు వాయిల తిరుపతి, జువ్వలదిన్నె మాజీ సర్పంచ్ గోవిందు, మత్స్యకార నేతులు కోడూరు శ్రీనివాసులు, కోమరగిరి రాజ, రాంబాబు తదితర మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

## అవినీతి నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధం

**- వైసీపీ నేతలకు మాజీ మేయర్ రూప్‌కుమార్ బహిరంగ సవాల్**



**నెల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు నగర సుందరీకరణ, అభివృద్ధి విషయంలో మంత్రి నారాయణపై వైసీపీ నేతలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను మాజీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ లెక్కలతో సహా తిప్పికొట్టారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి 15రోజుల అధ్యయనం పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు వ్యవహారిస్తున్నారని ఆయనకు నగరంపై గానీ, ఇక్కడి రోడ్ల విస్తీర్ణంపై గానీ కనీస అవగాహన లేదని ఎద్దేవ చేశారు. నగరంలో 409 కిలోమీటర్ల రోడ్లు ఉండగా, నిబంధనల ప్రకారం ప్రతి 5 మీటర్లకు ఒక చెట్టు చొప్పున 14,900 మొక్కలు నాటుతున్నామని, ఒక్కో మొక్కకు కేవలం 3,900 మాత్రమే ఖర్చవుతోందని స్పష్టం చేశారు. కానీ వైసీపీ నేతలు 12 వేలు ఖర్చు చేస్తున్నారంటూ అడ్డగోలు అబద్దాలు ప్రచారం చేయడం వారి రాజకీయ అసూయకు నిదర్శనమని మండిపడ్డారు. గత వైసీపీ పాలనలో ఒక్క మొక్క కూడా నాటని వారు, నేడు మంత్రి నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దుతుంటే రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఈ పనుల కోసం మున్సిపల్ కార్పొరేషన్ నిధులు పైసా కూడా వాడకుండా, మంత్రి నారాయణ వ్యక్తిగత చొరువతో పెద్ద కంపెనీల నుండి సేకరించిన సీఎస్ఆర్ నిదులను వినియోగిస్తుంటే అభినందించాల్సింది పోయి విమర్శించడం సిగ్గుచేటని రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. వందల కోట్ల నామినేషన్ పనులు జరిగాయన్న ఆరోపణలపై స్పందిస్తూ, కనీసం 50 కోట్ల నామినేషన్ పనులైనా జరిగినట్లు నిరూపించగలరా అని సవాల్ విసిరారు. చంద్రశేఖర్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చి రెండున్నరేళ్ల అయిందని, నగరం లేని నాలుకతో చౌకబారు విమర్శలు చేస్తే నెల్లూరు ప్రజలు సహించరని హెచ్చరించారు. వైసీపీ ఆరోపణలను సవాల్ చేస్తూ ఆయన ఒక సంచలన ప్రకటన చేశారు. మొక్కల పెంపకంలో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపించినా, నేను ఇప్పుడే నా పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటాను. నిరూపించలేకపోతే మంత్రి నారాయణకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిపై చర్చకు తాము ఎనీ టైమ్.. ఎనీ సెంటర్ సిద్ధమని, అసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలు వైసీపీ నేతలను తరిమికొట్టడం ఖాయమని రూప్ కుమార్ యాదవ్ అత్యంత ఘాటుగా హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించిన రేశ్వంత



**బుచ్చి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విద్యార్థి రేషన్ ఐదవ తరగతి రాష్ట్రస్థాయిలో జరిగిన ఎస్ఎటి సైంటిపిక్ ఆటిట్యూడ్ టెస్టులో స్టేట్ 3 వ ర్యాంకు సాధించి ఈరోజు గుంటూరులో జరిగిన అభ్యసన ఉత్సవంలో అవార్డు స్వీకరించారు.రేశ్వంతకు అభినందనలు తెలియజేశారు.

## కండలేరులో 45.380 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో అధివారం ఉదయానికి 45.380 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జళాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 400 క్యూసెక్కుల చోప్పున మొత్తం 550 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్‌డిటీ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ - 17 బైక్‌లు, 4 ఆటోలు స్వాధీనం



**నెల్లూరు క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్‌డీటీ కాలనీలో ఆదివారం విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో నెల్లూరు రూరల్ సీఐ గుంజి వేణు తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు, వ్యక్తులను తనిఖీ చేసిన పోలీసులు, పత్రాలు సరిగా లేని 17 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా హెల్మెట్ ధరించే అవసరం గురించి రూరల్ సీఐ జి వేణు అవగాహన కల్పించారు. అదే విధంగా, మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన ఎన్‌డిపిఎస్ చట్టం, చిన్నారులపై జరుగుతున్న నేరాల వంటి సామాజిక సమస్యలపై కూడా పోలీసులు ప్రజలకు వివరించారు. ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు నేర నియంత్రణకు తోడ్పడటమే కాకుండా ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని ఆయన కోరారు. ఈ సెర్చ్‌లో రూరల్ ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గా అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం



**బుచ్చి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. గౌరవాధ్యక్షులుగా పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, గౌరవాధ్యక్షులుగా చేవూరు చలమయ్య, పుట్టా రంగనాదం, గండి రఘురామయ్య, కోట లక్ష్మీనారాయణ, వ్యవస్థాపన ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా కత్తుల చెంగల్‌రాయుడు, కార్యదర్శిగా గంజం పెంచల ప్రసాద్, కోశాదికారిగా సిరిమావిళ్ళ రవిబాబు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు దేవాలయం మరింత అభివృద్ధి చెందడానికి కమీటి ఏర్పాటు చేయడం సంతోషం,ఆలయ ఆగమ శాస్త్రాలకి సాంప్రదాయాలకు కట్టుబడి అమ్మవారికి సేవచేయాలని అన్నారు. అనంతరం ఎంఎల్‌సి బీదా రవించంద్ర మాట్లాడుతు అమ్మవారికి సేవ చేయాలంటే యోగ్యత ఉంటే అవకాశం వస్తుందని అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొండల బిట్రగుంటలో వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రెండున్నర కోట్లు రూపాయాలతో పుష్కర నిర్మాణం చేపట్టారు. ఆలయ అభివృద్ధికి అందరం కృషి చేశామని అన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి కమీటి సభ్యులు ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు.

అలాగే ఉపాధ్యాక్షులుగా సిద్దన మనోహర్‌రెడ్డి, బిట్రగుంట రఘు,తాటిపర్తి చెంచు మురళీ, చెంబేటి పెంచల ప్రసాద్,చింతలపూడి వీరాస్వామి ప్రమాణస్వీకరాం చేశారు. సంయుక్త కార్యదర్శులుగా కంచర్ల ప్రసాద్, చిన్ని వెంకటరమణయ్య (సి.వి.ఆర్), జెట్టి సుబ్రహ్మణ్యం, సంపతి మురళీ, మోదేపల్లి శ్రీహరి, వెలగపూడి గోపి, బొడ్డు ప్రసాద్ ఆచారి, చిలకాల గురుప్రసాద్, మహిబమూరు సతీష్, బిట్రగుంటసురేష్, పేరిశెట్టి అశోక్‌కుమార్ దేవస్థాన అర్చకులు నారాయణం వెంకటరమణ దీక్షితులు, కార్యాలయ ప్రముఖ్ చిన్నిబోయిన నాగేశ్వరరావు వ్యవహారించారు. పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రత్యేక అతిథులుగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు కొలను రాజారెడ్డి, పూజిత, తమ్మినేని మల్లికార్జుననాయుడు, ప్రమీల (కాకాయని ఇన్ఫ్రా అండ్ డెవలప్‌మెంట్స్ ప్రవేటు లిమిటెడ్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్తలు పిడూరు శంకర్‌రెడ్డి, స్మిత, బెంగుళూరుకి చెందిన గాలి కామాక్షయ్య, కవిత వ్యహారించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, సీనియర్ నాయకులు కమలాకర్‌రెడ్డి ,13 వవార్డు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, బిజెపి నాయకులు ఇనుగూరు బాలయ్య, టిడిపినాయకులు, బిజెపినాయకులు ,జనసేన నాయకులు పాల్గొన్నారు.



## 20 కోట్లతో పెన్నాడెల్టా పరిధిలో కాలువల పూడికతీత

**చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**బుచ్చి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** పెన్నాడెల్టా పరిధిలో కాలువల పూడికతీతకు ఎస్‌డిఆర్ కింద 20 కోట్లు మంజూరు అయ్యాయని ,నిదులతో కాలువలన్ని పూడిక తీస్తున్నట్లు ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కాగులుపాడు వద్ద సెంట్రల్ చానల్ పూడికతీత పనులు పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు నీటి భద్రత,నీటిని ఎలా సంరక్షించుకోవాలి,కాలువలు ఏలా పూడికతీయాలని మన ముఖ్యమంత్రి వంద రోజులు ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వందరోజులు సాగునీటి సంఘాల అద్యక్షులు పూర్తి స్థాయిలో పనిచేసి కాలువలో సాగునీరు వెళ్ళేందుకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆమె సూచించారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని అన్నారు. కాలువలన్ని పూర్తి స్థాయిలో పూడికతీత చేయాలని ఏప్రిల్ 6 నుండి జులై 5 వరకు వందరోజులు సాగునీటి సంఘాల వారు ప్రధాన పాత్ర వహించాలని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఎకరాకి నాలున్నార పుట్లు పండాయి.రైతులందరికి ధాన్యం అమ్మిన డబ్బులు 24 గంటలలోనే ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం చేయలేని పరిస్థితులో విపిఆర్ పౌండేషన్ ద్వారా చేయస్తామని తెలిపారు. సాగునీటి సంఘాల వారు ప్రజలకు ,రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కూటమి నేతలు అందరు కాలువలన్ని పూడిక తీసిన విషయం పూర్తి స్థాయిలో రైతులకు తెలియజేయాలని అన్నారు. కాలువలకు సంబందించిన షట్టర్లు కూడా బాగు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఈకార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు రాజగోపాల్‌రెడ్డి, నాయకులు, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి.నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, ప్రాజక్టు ఉపాధ్యాక్షులు రమణారెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు , రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఇరిగేషన్ డిఇ,ఇరిగేషన్ ఏఇ ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం



**నెల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** మంత్రి ఆనం కు ఘన స్వాగతం పలికిన దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి ఆనం కు ప్రత్యేక దర్శన ఏర్పాటు చేసిన ఆలయ సిబ్బంది దర్శనం అనంతరం మంత్రి ఆనంకు వేద ఆశీర్వచనం అందించిన వేద పండితులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. స్థానిక టోల్ గేట్ దగ్గర నుండి సెంటినరి కాటేజ్ వరకు ఏర్పాటు చేసిన రెండో మెట్ల మార్గమును ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు పాల్గొన్న స్థానిక శాసన సభ్యురాలు సత్యప్రభ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్, రీజినల్ జాయింట్ కమిషనర్ త్రినాథ్ రావు, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శేఖర్, స్థానిక అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రేగడిచెలకలో నిధుల గందరగోళం!

## ప్రభుత్వ హెచ్చరికలు బేఖాతరు..

**కోట్ల రూపాయల డ్రా పై మిస్టరీ లోకాయుక్త రంగంలోకి.. సర్పంచ్, కార్యదర్శికి షోకాజ్ నోటీసులు**




**కొడవలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త** :గ్రామ పంచా యతీ నిధులను నిబంధనలకు విరుద్ధ ంగా వినియోగించొద్దని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలుమార్లు స్పష్టం చేసినప్పటికీ, రేగడిచెలక గ్రామపంచాయతీలో ఆ సూచనలు బేఖాతరు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి .గ్రామానికి చెందిన ఎన్. సీనయ్య 28122025న లోకాయుక్తను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బహిర్గతమైంది. ఫిర్యాదులో గ్రామ నిధుల వినియోగంలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

"రూ.1.83 కోట్లు డ్రా.. ఖర్చు రూ.28.58 లక్షలు మాత్రమే! గ్రామపంచాయతీ ఖాతా నుంచి వివిధ పనుల పేరుతో రూ.1,83,00,716/ డ్రా చేయగా,అందులో కేవలం రూ.28,58,078/ మాత్రమే ఖర్చు చేసినట్లు రికార్డులు చూపిస్తున్నాయి. మిగిలిన భారీ మొత్తం ఎక్కడికి మళ్లించబడిందన్నది పెద్ద ప్రశ్నగా మారింది.మరో ఖాతాలో రూ.2.56 కోట్లు.. చివరికి రూ.27 వేలే!

"ఇంకా ఒక ఖాతా ద్వారా...

రూ.2,56,04,069/ డ్రా చేయగా, చివరికి రూ.27,000/ మాత్రమే బ్యాలెన్స్గా చూపించడం అనుమానాలకు తావిస్తోంది. ఈ నిధులు ఎక్కడ ఖర్చయ్యాయన్నదిపై స్పష్టత లేదు.

" సి.ఎఫ్.ఎం.ఎస్ చెల్లింపులు.. పనుల జాడ లేదు! సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా చెల్లింపులు జరిగినప్పటికీ, వాటికి సంబంధించిన పనుల అమలు, బిల్లులు, వౌచర్లు, మెజర్మెంట్ బుక్స్ రికార్డుల్లో కనిపించడం లేదు. పనులు జరగకుండానే ఖర్చులు చూపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"లోకాయుక్త నోటీసులు.. ఏప్రిల్ 15 గడువు" ఈ వ్యవహారంపై లోకాయుక్త స్పందించి,గ్రామ తాజా మాజీ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి, మరో ఖాతాకు డబ్బు బదిలీ అయిన వ్యక్తికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

15042026లోగా కర్నూలు కార్యాలయానికి హాజరైనిధుల వినియోగ వివరాలు

ఖర్చుల ఆధారాలు పనుల రికార్డులు సమర్పించాలని ఆదేశించింది. "సమాధానం లేకపోతే కఠిన చర్యలు"నిర్దిష్ట గడువులోగా సరైన వివరణ ఇవ్వకపోతే, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని లోకాయుక్త హెచ్చరించింది. గ్రామంలో రాజకీయ ఉద్రిక్తత ఈ ఘటనతో రేగడిచెలక గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. ప్రభుత్వ సూచనలను పట్టించుకోకుండా నిధులు వినియోగించారన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

## బ్రహ్మేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కాకాణి



**మనుబోలు ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మనుబోలు మండల కేంద్రంలోని శ్రీ సంగమేవ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకామాక్షిదేవి సమేత బ్రహ్మేశ్వరాలయంలో స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఎస్ ఆర్‌సిపి మండల కన్వీనర్ హరగోపాల్‌రెడ్డి ఆద్వ ర్యంలో కాకాణికి నాయకులు ఘన స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో బొమ్మిరెడ్డి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరకుంటున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పైన పరమేశ్వరునీ అశీస్సులు ఉండాలని భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు. పురాతనమైన శ్రీకామాక్షిదేవి సమేత బ్రహ్మే శ్వర దేవాలయంలో తరతరాలుగా వస్తున్న సంస్కృతిని సాంప్రదాయాలను చెక్కు చెదరకుండా భావితరాలకు స్ఫూర్తిదాయకంగా వేడుకలు నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. మనుబోలు గ్రామ ప్రజలకు, ఉభయదాతలుగా వ్యవహరిస్తున్న బొమ్మిరెడ్డి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,ఎంపిటిసి రాజేశ్వరమ్మ, యూత్‌నాయకులు బొమ్మిరెడ్డి పార్ధీశ్వర్‌రెడ్డి,మహేష్‌రెడ్డి, చెతన్యరెడ్డి, మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి, ముంగర రవీందర్‌రెడ్డి, సూరపనేని కిషోర్‌నాయుడు, ఏటూరు బాస్కర్‌రెడ్డి,దాసరిప్రభాకర్‌గౌడ్, ప్రదీప్‌రెడ్డి కనిమాల మల్లికార్జున,నరేంద్ర,శివరాం తదితరులు పాల్గోన్నారు.

## ఘటిక సిద్దేశ్వరంలో పరమేశ్వరుడ్ని దర్శించుక్ను నాయకులు



**సీతారామపురం ఏఫ్రిల్ 12 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన ఘటిక సిద్దేశ్వరం ఆలయంలో ఆదివారం సొసైటీ అద్యక్షులు సోమన బోయిన రాజశేఖర్,టిడిపి మండల మాజీ కన్వీనర్ కపా ప్రభాకర్‌రాజు,మండల టిడిపినాయకులు ఎడమ ప్రవీణ్, సింగాల నాగేష్‌యాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు పరమేశ్వరుని మరియు కన్యకాపరమేశ్వరీ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి తీర్ద ప్రసాదాలు అందించారు.

## రథయాత్ర విధివిధానాలను వివరణ



**ఉదయగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీల్లో గల వెంకట్రావుపల్లిలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ సభ్యులు జగన్నాథ రథయాత్ర విధివిధానాలను హిందూ బంధువులకు వివరించి యాత్రను దిగ్విజయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు విశ్వహిందూ ప్రఖండలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన బ్యాంకు అధికారి దిలీప్



**కావలి,ఏప్రిల్12ప్రభాతవార్త :** డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో స్వర్గీయ మారుపాక వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్బంగా వారి కుమారుడు హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ అధికారి దిలీప్, కోడలు హారిక, సతీమణి పద్మావతిలు కావలి కావేరిగుంట గిరిజన కాలనీలోని గిరిజనులు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన మారుపాక దిలీప్ వారి కుటుంబ సభ్యుల దాతృత్వం మరువలేనిది అన్నారు. రానున్న రోజులలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే గిరిజనులు తమ పిల్లలను శ్రద్ధగా చదివించాలన్నారు. లోక్ ఆదాలత్ సభ్యులు యం. మాలకోండా రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు సాంఘీకంగా, చైతన్యవంతులవ్వాలని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రమేష్, శ్రీకాంత్, కిరణ్, తదితరులున్నారు.

## ప్రజలందరికి మెరుగైన కంటి చూపే లక్ష్యం



**రాపూరు,ఏప్రిల్12ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజందరికి మెరుగైన కంటి చూపు అందించడమే లక్ష్యంగా చాగణం లలితమ్మ, బాస్కర రావు మోమోరియల్ ట్రస్ట్ లక్ష్మమని ట్రస్ట్ సిఇఓ పెనుబల్లి సీతారామ నాయుడు తెలిపారు. ఆదివారం రాపూరులోని షాధిమంజిల్‌లో చాగణం లలితమ్మ బాస్కర రావు మోమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురికి తిరుపతిలోని అరవింద్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు కంటి వైద్య పరిక్షలను నిర్వహించి మందులు, అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి వారికి తిరుపతిలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్బంగా ట్రస్ట్ సిఇఓ సీతారామ నాయుడు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోడ్డుకి ఇరువైపులా చెట్లు నాటడం, గ్రామాలలో ప్రజలకు తాగునీటి సరఫరా, శుభ కార్యక్రమాలకు భవనాలు ఏర్పాటు చేయడం, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా కంప్యూటర్, డ్రైవింగ్, కుట్టు శిక్షణ ఇవ్వడం చేస్తున్నామన్నారు. దీంతో పాటు వికలాంగులకు ట్రైసైకిళ్ళు, క్రచెస్, వాకర్స్, వాకింగ్ స్టిక్స్ మరియు రోగగ్రస్తులకు వీల్ ఛైర్లు, ఇస్తున్నామన్నారు. పకృతి వైపరిత్యాలు జరిగినప్పుడు తమ ట్రస్ట్ ద్వారా అనేక విదాలైన సేవలు అందించినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున వైద్య శిభిరాలు, కంటి వైద్య శిభిరాలను నిర్వహించి వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పోతుకోండ అంకమ్మ ఆలయానికి వాటర్ కూలర్ వితరణ



**వెపినాపి(రాపూరు),ఏప్రిల్12ప్రభాతవార్త :** మహిమాన్వితమైన పోతుకోండ అంకమ్మ తల్లి ఆలయానికి ఆదివారం అమ్మవారి భక్తులు వాటర్ కూలర్‌ను బహుకరించారు. పొదలకూరుకు చెందిన మురళీ మొబైల్స్ యజమాని మురళీ తన కుటుంబసభ్యులతో కలసి అమ్మవారి ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్దకు వేసవిలో వచ్చే భక్తులు చల్లగా నీరు తాగేందుకు వీలుగా ఆయన కూలింగ్ వాటర్ కూలర్‌ను ఆలయ అర్చకులకు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు ఆలయ అర్చక స్వామి వున్నారు.

## కన్నుల పండుగగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



**సీతారామపురం ఏఫ్రిల్ 12 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రాలలో ఒకటైన సీతారామపురం మండలంలోని ఘటిక సిద్దేశ్వర క్షేత్రంలో శ్రీరాం బాల సుబ్బరాయులు శ్రేష్టి,శ్రీరాం మహేష్, కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఆదివారం పార్వేతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణ మహోత్సవంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గోన్నారు. ఆదివారం జపదులు, కళ్యాణ హోమంలు,అర్చనలు, యంత్ర ప్రతిష్ట, అగస్తేశ్వర శివలింగం, నంది,సింహవాహనముల ప్రతిష్ట,కుంబాభిషేకం,అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరిగింది. వేల సంఖ్యలో భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గోన్నారు. భక్తులకు తీర్ద ప్రసాదాలతోపాటు బోజన వసతి, రవాణా సౌకర్యం నిర్వాహకులు కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిదులు, అధికారులు, భక్తులు పాల్గోన్నారు.

## చెంచు రామయ్య వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి

**ఉదయగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండపాలెం గ్రామం పొన్నెబోయిన చెంచు రామయ్య గండిపాలెం జలాశయం ఆవరణం నందు సోమవారం నాడు ఉదయం 11గంటలకు జరిగే మాజీ ఎమ్మెల్యే పొన్నెబోయిన చెంచు రామయ్య 23వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించబడ్డాయని



కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ మండల నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర హాజరవుతారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులందరూ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## అంకాలమ్మ, పోలేరమ్మ అమ్మవార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ముగింపు



**ఉదయగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం గ్రామం నందు అంకాలమ్మ, పోలేరమ్మ అమ్మవార్ల నూతన విగ్రహ స్థిర ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం బుధవారం నుండి మొదలైంది. ఈ కార్యక్రమం వేదమూర్తులైన బ్రహ్మణోత్తంలో చే నిర్ణయించడం జరిగింది. ఉదయం గణపతి పూజ పుణ్యవచనములు, పంచ గవ్య ప్రసానం దీక్షాధారణ రక్షబంధనం యాగశాల ప్రవేవం అఖండ దీపం స్థాపన అంకురారోపణ యోగిని వాస్తు క్షేత్ర పాలక నవగ్రహ సర్వతో భద్ర మండప ఆరాధనలో హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ సాయంకాలం వేద స్వస్తి వాస్తు పర్యాగ్ని కరణం మండప పూజలు అగ్ని ప్రతిష్ఠాపన గణపతి లక్ష్మీ గణపతి అవహహిత దేవత హోమాలు జలాది పాశం రాజోపచార పూజ హారతి మంత్రపుష్పంబండులు పొంగళ్ళు తీర్థ ప్రసాద వితరణ అనంతరం ఐదు రోజులు జరిగే కార్యక్రమంలో చివరి రోజు ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.

## రథయాత్ర విధివిధానాలను వివరణ



ఉదయగిరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీల్లో గల వెంకట్రావు పల్లిలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ సభ్యులు జగన్నాథ రథయాత్ర విధివిధానాలను హిందూ బంధువులకు వివరించి యాత్రను దిగ్విజయం చేయాలని కోరడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు విశ్వహిందూ ప్రఖండలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతచెలికలో పెళ్లి సందడి.. టిడిపి నేత ఆశీర్వాదం



**కొడవలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండలంలోని చింతచెలిక గ్రామంలో ఆదివారం వైభవంగా జరిగిన వివాహ వేడుకలో టిడిపి మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు తువ్వర ప్రవీణ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన యనమందుల సురేంద్ర – శ్రీలక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు సూర్య భార్గవకు, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పెళ్లూరు ఏడుకొండలు – మహాలక్ష్మి దంపతుల మేనకోడలు యామినితో వివాహం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా తువ్వర ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చలపతి రావు



**కొడవలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలోని జి కన్వెన్షన్ హాల్లో షేక్ జమాల్ సాహెబ్ కుమారుడు షేక్ నదీమ్ – నూర్ ఏ చష్మి వివాహ మహో త్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజ కవర్గ పరిశీలకులు వీరి చలపతి రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సంద ర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సుఖశాంతులతో కూడిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నార్త్ రాజుపాలెం వైసీపీ నాయకులు, హాజరై వధూవరులకు అభినందనలు తెలిపారు.

## కండలేరులో 45.380 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),ఏప్రిల్12ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో అధివారం ఉదయానికి 45.380 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 400 క్యూసెక్కుల చొప్పున మొత్తం 550 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## సత్యనారాయణ లేఅవుట్ స్థలంపై విచారణ జరిపించాలి



**పొదలకూరు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని సత్యనారాయణ లేఅవుట్‌లో పార్కుకు వదిలిన 286 అంకణాల స్థలంపై విచారణ జరిపించాలని వైసిపి నాయకులు షేక్ అంజాద్ కోరారు. ఆదివారం సాయంత్రం పొదలకూరులో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా పంచాయతీ ఏప్రిల్ రెండవ తేదీన ముగియగానే పంచాయితీ పర్పస్ స్థలాన్ని అమ్మేశారని టిడిపి నాయకులు తమపై బురద జల్లడం ఏమిటని వైసీపీకి ఈ విషయం సంబంధం లేదని అన్నారు. 2019 ఆగస్టు నెలలో అక్కడి ప్రజలు తమ నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డిని స్థలం కాపాడాలని కోరారని సర్వే చేసి బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను మా నాయకుడు ఆదేశించారని అన్నారు. ఒక వ్యక్తి భార్య రిజిస్ట్రేషన్ చేసిందని అమ్మిన వారిని కొన్న వారిని రిజిస్ట్రేషన్ అధికారులను విచారించాలని అన్నారు. పొదలకూరులోని మినీ స్టేడియంకు కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రహరీ గోడ నిర్మించారని బిల్డింగు కట్టించారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు తెనాలి నిర్మలమ్మ, పెదమల్లు రమణారెడ్డి, కోణం బ్రహ్మయ్య, రామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు లేరు.. మట్టి దందా జోరు!



**విడవలూరు,ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అక్రమ మట్టి తరలింపు రోజురోజుకూ పెరుగుతోంది. సంబంధిత అధికారులు స్థానికంగా లేకపోవడం, పర్యవేక్షణ పూర్తిగా సడలిపోవడంతో దందాదారులు అదుపు తప్పి వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్లతో బహిరంగంగానే మట్టిని తరలిస్తున్నా, అడ్డుకునే పరిస్థితి కనిపించడం లేదు. నివాస ప్రాంతాల మధ్యే మట్టి తవ్వకం జరుగుతుండగా, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు సమాచారం అందించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కొందరు అధికారులు స్థానికంగా అందుబాటులో లేకపోవడం వల్ల ఈ దందా నిర్బంధం లేకుండా కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, అక్రమాలపై ఫిర్యాదు చేసిన వారిపైనే ఒత్తిళ్లు, బెదిరింపులు వస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో బాధితులు భయాందోళనలకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, కొందరి మోన సహకారం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదని స్థానికులు అంటున్నారు. మండల కేంద్రంలోనే ఈ స్థాయిలో అక్రమాలు జరుగుతుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, స్థానికంగా అధికారులను నియమించి పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని, అక్రమ మట్టి తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఏఐటియుసి 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**– కార్మికుల సమస్యల పరిష్కారమే ఏఐటియుసి లక్ష్యం**

**– ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మి నారాయణ, యామాల మధు**



**గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కార్మికుల సమస్యల పరిష్కారమే ఏఐటియుసి లక్ష్యమని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మి నారాయణ, యామాల మధులు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటియుసి నియోజకవర్గ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మీరా భాయ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి హెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఏఐటియుసి ఉంటుందన్నారు. కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మి నారాయణ, యామాల మధు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఏఐటియుసి అండగా ఉంటుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిరంతరం ఏఐటియుసి పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు కార్మికుల దృష్టికి తీసుకు వెళ్లి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం అన్నారు. కార్మిక వర్గం అంతా ఏకమై తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలన్నారు. కార్మికుల సమస్యల కోసం నిరంతరం ఏ. ఐ. టి. యు. సి కృషి చేస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల కొరకే వినియోగించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లను వెంటనే విడుదలచేయాలన్నారు. ఏప్రిల్ 26 నుండి తిరుపతి జిల్లాలో ఏ.ఐ.టి. యు సి. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మికుల కు పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గం లో నీ కార్మికులు అందరూ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీరా భాయ్, ముక్తియార్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, వెంకటయ్య, యాకోబు, కృష్ణ, చెంగ మ్మ మధు, కృష్ణ, నజీర్, వెంకటాద్రి ,రిజ్వాన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో గంధమహోత్సవం



**గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** గూడూరు గాంధీ నగర్ నందు ప్రతిష్టిం చబడిన నిషాన్ జండా చెట్టు వద్ద కసుమూరు మస్తాన్ వలీ బాబా గంధమహోత్స వాన్ని దర్గా పీఠాధిపతి కరిముల్లా ఆధ్వర్యంలో మత గురువులు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి ప్రత్యేక ప్రార్థనలతో భక్తుల నడుమ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో గంధమహోత్స వాన్ని నిర్వహించారు మధ్యాహ్నము భక్తుల సౌకర్యార్థం మొహమ్మద్ బాసిత్ చెన్నై దాతృత్వంతో విజిటబుల్ బిరియాని అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు తిరుపతి జిల్లాల నుండే కాకుండా పక్క రాష్ట్రమైనటువంటి తమిళనాడు, తెలంగాణ నుండి మత గురువులు పీఠాధిపతులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. అందరూ బాగుండాలి అనే నినాదంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత గురువు ఖమర్ అలీషాను స్మరించుకోవడం కూడా జరిగింది. మగ్దూమ్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి గాంధీ నగర్‌లోని ప్రశాంతి నగర్ నందు కసుమూరు మస్తాన్ వలి వారి మీద ప్రేమ భక్తితో దర్గాను నిర్మించి ప్రతి సంవత్సరం గ్రంథం నిర్వహిస్తూ వస్తున్నటువంటి గురువు కరిముల్లాను అభినందిస్తూ ఇంకా ఇంకా రాబోయే రోజుల్లో ఎక్కువ స్థాయిలో గంధమహోత్స వాన్ని నిర్వహి ంచే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధం లేపనం చేసారు అనంతరం భక్తులకు గంధం పంచారు. గురువులు దిల్ దార్ అలీషా ఉర్ఫ్ బాసిత్ చెన్నై, మజహర్ అలీషా, మస్తాన్ ఖాదరి, రెహమాన్ అలీషా తిరుపతి ,ఫర్మాన్ అలీషా చెన్నై, నూర్ అలీషా నెల్లూరు,హైదర్ అలీషా,గౌస్ బాషా హైదర్ షానెల్లూరు,శిష్యులు నరసింహులు,రియా జ్,ఆసిఫ్,ఖలీల్, సాలెహ,అక్మల్,హమీద్,ఖాదర్ బాషా,నరేష్ రహీం,చరణ్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పంచకట్టులో ఎమ్మెల్యే సోమిరెడ్డి దర్శనం

**– తిరుమలలో నెల్లూరు సంప్రదాయం**



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని, అలాంటి అపూర్వ అవకాశాన్ని శాసనసభ్యులు, ప్రజా నాయకులు, నిరాడంబర వ్యక్తిత్వం కలిగిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి పొందడం తన అదృష్టమని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్ తెలిపారు. తిరుమల గిరులపై నామస్మరణతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణం తన మనసుకు అపారమైన ప్రశాంతతను అందించిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా దైవభక్తి మెండుగా ఉన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంప్రదాయ పద్ధతుల్లో పంచకట్టు ధరించి స్వామివారిని దర్శించుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆయన ఆచరించిన ఈ సంప్రదాయం నెల్లూరు ప్రాంత సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబించడమే కాకుండా, పూర్వీకుల విలువలను గుర్తు చేసిన సందర్భంగా నిలిచింది. ఆలయ ప్రాంగణంలో ఆయన చూపిన వినయశీలత, భక్తి భావం అక్కడి భక్తులను సైతం ఆకట్టుకుంది. ఆలయంలో సోమిరెడ్డి తో కలిసి నడిచిన సందర్భంలో భక్తుల పట్ల ఆయనకున్న గౌరవం, స్వామివారి పట్ల ఉన్న ఆత్మీయ భక్తి, సాధారణ ప్రజలతో మమేకమయ్యే స్వభావం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని జితేంద్ర గౌడ్ వెల్లడించారు. ఆనంద నిలయం ముందు స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్నప్పుడు కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేనిదని తెలిపారు. పూజారుల మంత్రోచ్చారణల మధ్య హారతి వెలుగులో దర్శనం పొందడం ఒక అపూర్వ అనుభూతిగా నిలిచిందని చెప్పారు. ఈ దర్శనంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర, కెనాల్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షులు కొణతం రఘు బాబు, సొసైటీ చైర్మన్ సన్నా రెడ్డి సురేష్ రెడ్డి, వరిగొండ తెలుగుదేశం నేత చిన్నబాబిరెడ్డి, నీటిసం అధ్యక్షు లు ఈదూరు బాబు నాయుడు, మాజీ నీటి సంఘ అధ్యక్షులు వీరబోయిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. లోక కల్యాణం కోసం,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## చెరువుల వినియోగంలో పారదర్శకతకు కలెక్టర్ జోక్యం

### కావాలి : ఎస్సీ,ఎస్టీల డిమాండ్



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మండలంలోని వరకవిపూడి చెరువు సహా గ్రామాల పరిధిలోని చెరువుల వినియోగంపై స్పష్టమైన నియమాలు అమలు చేయాలని, పారదర్శక విధానం తీసుకురావాలని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సొసైటీ నంబర్ల కేటాయి ంపు, కోరం తీర్మానాలు, లాంగ్ బుక్ నమోదు వంటి ప్రాథమిక నిబంధనలు పాటించకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. చెరువులను కొందరు వ్యక్తులు ఆధిప త్యంగా వినియోగిస్తున్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. గ్రామాల్లోని చెరువులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సొసైటీలు లేదా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడాల్సి ఉండగా, ప్రస్తుతం ఆ విధానం సరిగా అమలు కావడం లేదని స్థానికులు అంటున్నారు. సభ్యుల సమక్షంలో కోరం తీర్మానం జరగడం, లాంగ్ బుక్‌లో సంతకాలు నమోదు చేయడం, బాధ్యతలను పారదర్శకంగా కేటాయించడం వంటి అంశాలు విస్మరించబడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చెరువులు ఒకరే అనుభవించడం వల్ల సొసైటీకి నష్టం కలుగుతుండటంతో పాటు నిధుల కొరత ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరకవిపూడి చెరువు గతంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఉండగా, జీవనాధారంపై ప్రభావం పడుతుందనే కారణంతో ఎస్సీ, ఎస్టీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించి రద్దు చేయించుకున్న విషయం తెలిసిందే. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత పైలెట్ ప్రాజెక్టు రద్దు కావడం పట్ల ఎస్సీ, ఎస్టీలు ఆనందం వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రస్తుతం చెరువుల నిర్వహణలో సమాన అవకాశాలు కల్పించడం జరగడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. చేపల వేటకు వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయనే భయంతో కొందరు వెనుకడుగు వేస్తున్నారని, కేసులు నమోదవుతాయనే ఆందోళనలు కూడా ఉన్నాయని వారు చెబుతున్నారు. ఈ విషయంపై మత్స్య శాఖ అధికారులను వివరణ కోరగా, ఎలాంటి ఆధిపత్య పోరు లేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై ఎవరైనా అన్యాయం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే స్థానికులు మాత్రం సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, చెరువుల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆక్రమణ తొలగించి గిరిజనులకు న్యాయం చేస్తాం

**కొడవలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండలంలోని మానే గుంటపాడు గ్రామంలో గిరిజనులకు కేటాయించిన స్మశాన వాటిక స్థలంపై ఆక్రమణ జరిగిందనే సమాచారం స్థానికులు ఫోన్ ద్వారా తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డికి అందించారు. సమాచారం అందగానే అధికారులు అప్రమత్తమై ప్రాథమిక విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ రికార్డుల ప్రకారం స్మశాన వాటికగా ఉన్న భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫోన్ ద్వారా సమాచారం అందిన వెంటనే సంబంధిత సిబ్బందిని పంపించి పరిస్థితిని పరిశీలిస్తున్నామని తెలిపారు. విచారణలో ఆక్రమణ నిజమని తేలితే, వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని గిరిజనులకు తిరిగి కేటాయిస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కుల పరిరక్ష ణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకు ంటామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములపై అక్రమార్కుల పంజా

**– ఇరిగేషన్ కాలువపై లేఔట్, ఎమ్మెల్యే ఆగ్రహం**



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలో కోట్లు విలువ చేసే ఇరిగేషన్ కాలువ స్థలాన్ని ఆక్రమించి లేఔట్లు వేసి ప్లాట్లుగా విక్రయాలు జరిపుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వానికి చెందిన ముఖ్యమైన సాగునీటి వనరులను కూడా వదలకుండా అక్రమార్కులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించుకు ంటుం డటం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యవహారాన్ని వరిగొండ గ్రామానికి చెందిన శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్యలు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి ప్రజా దర్బార్‌లో తీసుకొచ్చారు. ఫిర్యాదును స్వీకరించిన శాసనసభ్యులు వెంటనే స్పందించి, స్థానిక నాయకులు మరియు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రభుత్వ భూములపై జరుగుతున్న ఈ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, ఆక్రమిత స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇరిగేషన్ భూములను కాలువలను కాపాడటం అత్యవసరమని పేర్కొన్నారు. అక్రమణలను తొలగించి, సంబంధిత స్థలాన్ని పంచాయతీ ఆధీనంలోకి తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కంచె వేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరిస్తూ, అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## మత్స్యకార కమిటి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధి ఇస్కపల్లి పంచయితీలోని చంద్రబాబునగర్‌లో ఆదివారం మత్స్యకారులు నూతనంగా నియమించిఉకున్న కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని మత్స్యకారులను సత్కరించి అభిన ందనలు తెలిపారు. ముందుగా స్థానిక రాములవారి ఆలయంల జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గ్రామ ప్రజలంతా కలసి పెద్ద కాపు, రెండవ కాపు, మూడవకాపు వంటి బాధ్యతలు పెంచుకొని ఒకరిని మంత్రి, మరొకరిని క్యాషియర్‌గా నియమించుకోని కమిటీని ఏర్పాటు చేసుకో వడం అభినం దనీయమని తెలిపారు. గ్రామంలో ఆచార సాంప్రదాయాలను సమన్వయంతో నిర్వహి ంచేందుకు ఈ కమిటీలు ఉపయోగపడుతాయని గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నని తెలిపారు. గ్రామ కమిటీ ప్రమాణ స్వీకారోత్స వానికి ఆహ్వానించిన గ్రామస్థులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాపులు,గ్రామస్థులు, టిడిపి నాయకులు బీద గిరిధర్, సామంతుల పరందామిరెడ్డి, పాపన బోయిన రత్తయ్య, బిట్రగుంట వెంకటేశ్వర్‌రెడ్డి, మేడా క్రిష్ణారెడ్డి, పలగాటి శ్రీనివాసు లురెడ్డి, రేబాల శంకర్‌రెడ్డి, ఏలూరు సుధాకర్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఎందేటి హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

**–అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు**





**మర్రిపాడు, ఏప్రిల్12, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం ఉమ్మాయపల్లికి చెందిన సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గాయపడిన అతన్ని చికిత్సకై ఆసుపత్రికి తరలించారు. ఈ సంద ర్భంగా డాక్టర్లు సుధాకర్ బ్రెయిన్ డెడ్ అయ్యిందని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆవిషయం విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు తేరుకొని తమ బిడ్డ అవయవాలను దానం చేస్తే మరో నలుగురు బ్రతుకుతారుకదా అని ఆలోచించి వెంటనే తమ బిడ్డ అవయవాలను దానంచేసేందుకు ముందుకు వచ్చి ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. దాంతో వారు మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో మర్రిపాడు పోలీస్ సిబ్బంది , ఎఎస్ఐ నజీర్‌లు అవయవాలను సేకరించి తరలించేందుకు చర్యలు చేపట్టారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి సుధాకర్ కళ్ళు, ఒక కిడ్నీని బొల్లినేని ఆసుపత్రికి, మరో కిడ్నీ, గుండెను తిరుపతి కి తరలించేందుకు చర్యలు చేపట్టారు. దాంతో మర్రిపాడు మండల ప్రజలు సుధాకర్‌కు, వారి కుటుంబ సభ్యులకు జోహార్లు తెలిపారు.

## నిర్మాణరంగానికి యుద్ధం సెగ

**– పెరిగిన ఇనుము, సిమెంటు ధరలు**



**కోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో నిర్మాణ రంగానికి కీలకమైన ఇనుము, సిమెంటు ధరలపై ప్రభావం కనిపిస్తోంది. గ్యాస్ కొరత కారణంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సి రావడంతో పరిశ్రమలపై అదనపు భారం పడుతోంది. ఆ ఖర్చులను సర్దుబాటు చేసుకోవడానికి సిమెంటు, ఇనుము ధరలు పెంచుతున్నారు. ఫలితంగా భవన నిర్మాణ వ్యయం పెరగడంతో పరిస్థితులు చక్కబడే వరకు పనులు నిలిపివేయాలని నిర్ణయానికి యజమానులు వచ్చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో సిమెంటు, ఇనుము విక్రయించే దుకాణాలు సుమారు 200కు పైగా ఉన్నాయి. నెలకు సుమారు 5 వేల టన్నుల ఇనుము, 50వేల టన్నుల సిమెంటు విక్రయం జరుగుతుంది. గడచిన నెలరోజుల వ్యవధిలోనే వీటి ధర బాగా పెరిగింది. గత నెలలో టన్ను స్టీలు ధర 65 వేలు ఉండగా.. ఇప్పుడు అది 74 వేలకు చేరింది. ఇక సిమెంటును గ్రేడ్‌ను బట్టి బస్తాకు రూ.30 నుంచి రూ.40 వరకు పెంచేశారు. ఇతర సామగ్రి పరిస్థితి ఇదేఇంటి ఫ్లోరింగ్‌కు వాడే టైల్స్, మార్బుల్స్ ధరలు సైతం పెరిగాయి. ఇవి ఎక్కుగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతుంటాయి. గ్యాస్ కొరత కారణంగా పలు పరిశ్రమలు మూతపబడటంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెప్తున్నారు. చదరపు అడుగుకు రూ.10 వరకు పెంచేశారు. ఇక జింక్ పైపులు గతంలో కిలో 75 రూపాయలు ఉంటే అది ఇప్పుడు 90కి చేరింది. ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడంతో నిర్మాణ వ్యయం పెరిగింది. ఈ కారణంగా పనులు నిలిపేస్తే భవన నిర్మాణ కార్మికుల ఉపాధికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## ప్రజా సమస్యలకు ప్రజా వేదికే పరిష్కారం తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి




**కొడవలూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి "ప్రజా వేదిక" సమర్థమైన వేదికగా ఉపయోగపడుతుందని తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వేదికలో భూ, ఆదాయ, పింఛన్, రేషన్ తదితర సమస్యలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, వీలైనంత త్వరగా పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను తెలియజేయాలని ఆమె సూచించారు.

## కదలిన రథం.. మురిసిన భక్తజనం



**కోట,ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోట మండలం గూడలిలోని శ్రీకామాక్షిసమేత బ్రహోత్స వాల్లో బాగంగా ఆదివారం సంగమేశ్వరస్వామి రథం ఉత్స వం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్స వ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం వేద పండితులు ఆలయ ప్రాంగణంలో ఉత్స మూర్తులను రథం పై ఉంచి గ్రామ పురవీదుల్లో ఊరేగించారు. ఈ రథ ఉత్స వం కనుల పండవగా సాగింది. జై సఘమేశ్వర అంటూ భక్తులు నామ స్మరణతో వీదుల్లో మర్మోగాయి. వివిధ గ్రామాల భక్తులు ఈ రథ ఉత్స వంలో పాల్గొన్నారు. గూడలి గ్రామ భక్తులు తమ ఇష్ట దైవాన్ని కనులారా తిలకించారు. నిర్వాహకులు పల్లెముల్లు వెంకటకృష్ణారెడ్డి ఆలయ ఇఒ పెంచల వరప్రసాద్ పర్యేవేక్షించారు.

## రాష్ట్ర స్ధాయిలో అవార్డు అందుకున్న లుంబిని విద్యార్ధి



**చేజర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర స్ధాయిలో విజయవాడలో అభయాస్ అకాడమీ బీవీవీఎస్ ఓలం పైడ్ అవార్డ్సు ఆదివారం నిర్వహించారు. ఈ అవార్డులలో నెల్లూరు జిల్లా చేజర్ల మండలం లుంబిని విద్యార్ధి ఎస్ శ్రీమన్ తేజ ద్వితీయ స్ధానం కైవశం చేసుకో వడం జరిగింది. ఈసందర్భంగా లుంబిని పాఠశాలలో ఆరవతరగతి చదువుకుంటున్నటువంటి విద్యార్ధి శ్రీమన్ తేజ అభియాన్ అకాడమీ బివివి ఎస్ రాష్ట్ర స్ధాయిలో నిర్వహించిన ఒలం పైడ్ అవార్డ్సు నందు ద్వితీయ స్ధానం కైవశం చేసుకోవడంతో లుంబిని పాఠశాల కరస్పాండెంట్ బి రామయ్య, హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్ధి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు విద్యార్ధిని అభినందించారు.

## కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు నందు అవయవదానం



**నెల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త –వైద్యం :** ఉమ్మయపల్లె గ్రామం, మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లాకు చెందిన రమణయ్య కుమారుడు పుచ్చకట్ల సుధాకర్ 10.04.2026 బైక్ మీద వెళ్తుండగా టీఎన్ పేట సమీపంలో ఉదయం ఆక్సిడెంట్ జరిగింది. ఆయనను కిమ్స్ హాస్పిటల్ నెల్లూరులోని ఎమర్జెన్సీ డిపార్టుమెంట్‌కు తీసుకుని వచ్చారు. అతను హాస్పిటల్‌కి వచ్చే సమయానికి ఊపిరి పీల్చుకోలేక ప్రాణాపాయ స్థితిలో స్పృహ కోల్పోయి కనుపాపలు కూడా కదలికలేని పరిస్థితిలో ఉన్నారు. అతనిని పరీక్షించిన డాక్టర్ కృష్ణమోమన్ సీనియర్ న్యూరో సర్జన్ అతనికి వెంటనే కృత్రిమ శ్వాసని అందించి ఆపరేషన్ చేసిన కానీ ఉపయోగం లేని పరిస్థితులలో ఎంఐసీయులో వెంటిలేటర్ మీద అడ్మిట్ చేశారు. 24 గంటల తర్వాత కూడా ఏమి ఇంప్రూవ్‌మెంట్ లేనందు వలన ఏపీఎన్ఈఏ టెస్టు చేయగా బ్రెయిన్ డెడ్ అని నిర్ధారణ చేయగలిగారు. 6 గంటల తర్వాత మరొక ఏపీఎన్ఈఏ టెస్టు చేసి బ్రెయిన్ డెత్‌ని నిర్ధారించారు. మా వైద్య బృందం అవయవ దానం ప్రాముఖ్యతను కుటుంబ సభ్యులకు వివరించారు. పేషెంట్ భార్య, కుటుంబ సభ్యులు అవయవదానం చేసేందుకు హృదయపూర్వకంగా అంగీకరించారు. ఈవిషయాన్ని జీవన దాన్ సంస్థకు తెలియజేయగా, జీవనదాన్ ప్రోటోకాల్ ప్రకారం అవయవల కేటాయింపుకు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేశారు. జీవదాన్ సంస్థ వారు పేషెంట్ యొక్క ఒక కిడ్నీ ను తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌కు ఒక కిడ్నీని నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్‌కు, గుండెను పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్‌కు కేటాయించారు. మరణించిన తర్వాత కూడా పలువురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపి వారికి పునర్జన్మ ప్రసాదించిన పుచ్చకట్ల సుధాకర్ ఘన కీర్తిని కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం వారు, అవయవ గ్రహీతలు కొనియాడారు. అనంతరం డాక్టర్ సీఎస్ శ్రీనివాసరాజు హెచ్ఓడీ, చీఫ్ కార్డియాలజిస్ట్, మెడికల్ సూపరింటెండెంట్ జీజీహెచ్ డాక్టర్ కే.మాధవి, డాక్టర్ వి.జగదీషన, హెచ్ఓడీ ఇంటెన్సివిస్ట్ అనస్టెటిస్ట్ డాక్టర్ సి.కృష్ణమోమన్, సీనియర్ న్యూరో సర్జన్, డాక్టర్ శేషయ్య, హెచ్ఓడీ అండ్ చీఫన అనస్థిషియాలజిస్ట్, యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియలక్ష్మీ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యుల యొక్క సహృదయాన్ని అభినందించారు. వైద్యులు, జీవనదాన్ బృందం, పుచ్చకట్ల సుధాకర్ కుటుంబం చూపిన ఉదాత్త మనసు పలువురికి కొత్త ఆశను నింపింది. మా తండ్రి భౌతికంగా లేకపోయినా, ఆయన అవయవాలు మరొక కుటుంబానికి వెలుగునిస్తే అదే మాకు శాశ్వత సంతృప్తి అని వారి కుమారుడు వయసు చిన్నదైనా పెద్ద మనసుతో చెప్పిన మాటలకు అందరికి కంటతడి పెట్టించాడు. పుచ్చకట్ల సుధాకర్ త్యాగం వెలకట్టలేనిదని, మీ స్ఫూర్తి ఎందరికో ఆదర్శం. అవయవదానం చేసి మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచిన పుచ్చకట్ల సుధాకర్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త వైద్యం :** నెల్లూరు విద్యుత్ భవన్‌లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటల వరకు 0861-232047 నెంటర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. అలాగే, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు 897771 6661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ రాఘవేంద్రం కోరారు.

## బాలకృష్ణ చేతుల మీదుగా కోటమ్మ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడి వివాహం



**నెల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త–వైద్యం :** నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడు ప్రజయ్‌సేవారెడ్డి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు సమక్షంలో నూతన దంపతులు ఒకటయ్యారు. నందమూరి బాలకృష్ణ వివాహానికి హాజర య్యారు. ఆయన చేతుల మీదుగా మంగళసూత్రాన్ని అందుకున్న ప్రజయి సేనా రెడ్డి వధువు మెడలో కట్టారు. తిరుపతిలోనే హోటల్ తాజ్‌లో జరిగిన ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లు, ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి,వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, చంద్రగిరి ఎమ్మెల్యే నాని, తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మీ,నరసింహ యాదవ్, సుళ్ళూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, పలమనేరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి,ఉమ్మడి నెల్లూరు,తిరుపతి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరై నూతన దంపతులను మనసారా ఆశీర్వదించారు.

## వైయస్ జగన్ పర్యటనతో మత్స్య గ్రామాలలో తీవ్ర ఉత్కంఠత

**బిట్రగుంట ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె గ్రామంలో 15వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో మత్స్యకార తీర ప్రాంత గ్రామాలలో తీవ్ర ఉత్కంఠత ఎదురూఅవుతోంది.. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారు కావడంతో పాటు హెలిపాడ్ వంటి సౌకర్యాల కోసం ఆ పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రెండు దఫాలుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ తో కలసి పర్యటించడంతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉత్కంఠత ఉద్రిక్త పరిస్థితులకు దారి తీయనున్నాయి. జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ లో 70 ఎకరాల భూమిలో29. 5 ఎకరాల భూమిని సాగర్ డిఫెన్స్ కంపెనీకి ఇవ్వడంతో చెలరేగిన ఈ వివాదాన్ని అధికార పార్టీ నేతలు మత్స్యకారుల ప్రయోజనాల కోసమే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఇక్కడ కేటాయింపులు జరిపామని వారు పేర్కొంటుండగా, వైఎస్ఆర్ సీపీ నేతలు మాత్రం జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ కు కేటాయించిన 70 ఎకరాల భూమిలో29.5 ఎకరాలు ప్రైవేట్ కంపెనీ వారికి కేటాయించడంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే హార్బర్ ప్రారంభం అయితే వారికి కేటాయించిన స్థలాల్లో బోట్లు పెట్టుకునేందుకు స్థలం సరిపోదని, పరిశ్రమలకు తాము వ్యతిరేకం కాదని, జువ్వల దీన్నే లోనే మరోచోట డిఫెన్స్ కంపెనీకి భూములు కేటాయిస్తే తాము అభ్యంతరం చెప్పబోమని వారు స్పష్టంగా పేర్కొంటున్నారు. దీనివల్ల మత్స్యకార కుటుంబాలకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని వారి పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సాగర్ డిఫెన్స్ కంపెనీకి శంకుస్థాపన చేసిన అనంతరం తీర ప్రాంతాల్లో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు తమకు తోచిన విధంగా ప్రకటనలు ఇవ్వడం కాకుండా మత్స్యకారులతో విడివిడిగా మంతనాలు కొనసాగిస్తుండటంతో ఈ పరిస్థితులు ఎటు దారి తీస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఆంధ్ర మత్స్య సంపదను కొల్లగొడుతున్నారని సుమారు 8 నెలల కిందట మూడు మర బోట్లను బంధించి తాము దురాయి విడిస్తే తమకు తెలియకుండానే వీటిని విడిపించాలని మత్స్యకారులు అగ్గి గుగ్గిలాలవుతున్నారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న మత్స్యకార గ్రామాల్లో ఈ రెండు పరిణామాలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాంచనంగా మారే తుదకు వీటి పరిణామాలు ఏ విధంగా ఉంటాయోనని అందరూ ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు.

## వైభవంగా సంగమేశ్వరుని వెండి నందిసేవ



**సంగం ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వరుని బ్రహ్మోత్స వాలలో భాగంగా వెండి నందిసేవ ఉత్స వంలో శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ సంగమే శ్వరుడు భక్తులకు దర్శన మిచ్చారు.స్వామి అమ్మవార్లను పరిమళ పుష్పలాతో అలంకరించారు. గ్రామోత్స వంలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పడమటి పాళెం గ్రామస్తులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

వార్త 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త తెలుగు జాతీయ దిన పత్రిక ప్రారంభించిన
అనతి కాలంలోనే అత్యంత ప్రజాధరణ పొంది
నూతన ఒరవడితో దూసుకుపోతున్న
వార్త దిన పత్రిక 30 వసంతాలు
పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా ఇవే...
మా శుభాకాంక్షలు...
ఎం.గజేంద్రబాబు ఎస్సీ బాలికల వసతిగృహం, చిట్టేడు, కోట.
పి.ఉషారాణి ఎస్సీ బాలికల వసతిగృహం HWO, కోట.
సి.హెచ్.పద్మజ ఎస్సీ బాలికల వసతిగృహం HWO, చిట్టేడు.

వార్త 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల పక్షాన అక్షర సమరం చేస్తున్న
వార్త తెలుగు జాతీయ దిన పత్రిక మరింతగా పురోభివృద్ధి
చెందాలని ఆకాంక్షిస్తూ...
వార్త కు
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
సన్నారెడ్డి చెంచురాఘవ రెడ్డి
సొసైటి మాజీ చైర్మన్ - సిద్దవరం.

వార్త 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా వాస్తవ సమాచారాన్ని అందిస్తున్న
వార్త తెలుగు జాతీయ దిన పత్రిక
30వ వార్షికోత్సవం సందర్భంగా
వార్త యాజమాన్యానికి, సిబ్బందికి
మా హార్ధిక శుభాకాంక్షలు...
పల్లెముల్లు విజయసారధి రెడ్డి
వైసీపి సీనియర్ నాయకులు, గూడలి.

30 వార్త వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త తెలుగు జాతీయ దిన పత్రిక
30 వసంతాలు పూర్తి చేసుకొని 31వ సంవత్సరంలోకి
అడుగుపెడుతున్న శుభ సందర్భంగా
వార్త యాజమాన్యానికి,
సిబ్బందికి
హార్ధిక శుభాకాంక్షలు...
షేక్ షంషుద్దీన్
ఎంపిటీసి, కోట -3

30 వార్త వార్షికోత్సవ శుభాకాంక్షలు
తొలి అడుగే విప్లవాత్మకం..
పత్రికా రంగంలో వినూత్నం... వార్త అంటే విభిన్నం.. విశిష్టం..
ఇది వార్త విజయ ప్రస్థానం..
అనితర సాధ్యం..
వార్త యాజమాన్యానికి, సిబ్బందికి
హార్ధిక శుభాకాంక్షలు...
ఉచ్చూరు రవీంద్రనాధ్ రెడ్డి
సొసైటి చైర్మన్ - నెల్లూరుపల్లి కొత్తపాళెం.

వార్త 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగువారి ఆత్మీయ పత్రిక వార్త తెలుగు జాతీయ దిన పత్రిక
30వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
వార్త యాజమాన్యానికి మరియు
సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
కె.జయజయరావు తహసీల్దార్ - కోట.
ఆర్.దిలీప్ కుమార్ నాయక్ ఎంపిడిఓ - కోట.
పవన్ కుమార్ ఎస్.ఐ., - కోట.
శిరీష ఎంఇఓ-1, కోట.
డి.మస్తానయ్య ఎంఇఓ-2, కోట.
ఎస్.ముని రత్నం నీటిపారుదల శాఖ ఎ.ఇ., కోట.
అనిల ఏపిఎం - కోట.
డా॥ జి.నాగరాజు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం చిట్టేడు
ముని కుమారి సిడిపిఓ కోట.
పి.కిరణ్ పి.ఆర్. ఎ.ఇ ఇంచార్జ్ కోట.
ఎస్.అరవింద్ ఆర్.డబ్ల్యూఎస్ - ఎ.ఇ కోట.
ఫిరోజ్ ఖాన్ పశు వైద్యాధికారి కోట మండలం.

30 వార్త వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధే ఆశయంగా
ప్రభుత్వాలకు - ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ...
అలుపెరుగని పోరాటం సాగిస్తూ...
30వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
తెలుగు జాతీయ దిన పత్రిక వార్త యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్ట్ మిత్రులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
వార్త అభిమానులు
బోగోలు మండలం.

వార్త 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పేదప్రజల పక్షాన అక్షర సమరం చేస్తువ్వ
వార్త తెలుగు జాతీయ దిన పత్రిక
మరింతగా పురోభివృద్ధి
చెందాలని కాంక్షిస్తూ... మరియు
రైతుల అభివృద్ధికై మరెన్నో
సూచనలు సలహాలు అందిస్తున్న
శ్రీ సుచేంద్ర ప్రసాద్ గారు AO
మా వ్యవసాయశాఖ అధికారి శ్రీ సుచేంద్ర ప్రసాద్ గారికి
VAA లకు అభినందనలు...
కోట మండల ఫర్టిలైజర్స్

30 వార్త వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు జాతీయ దిన పత్రిక వార్త
30 సంవత్సరాలు పూర్తి అయిన
శుభ సందర్భంగా
వార్త దిన పత్రిక
యాజమాన్యానికి,
సిబ్బందికి
మా హార్ధిక
శుభాకాంక్షలు
పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ CES సభ్యులు

## గ్రీవెన్స్‌డేకి అన్ని శాఖల హాజరు తప్పనిసరి



కోవూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పక హాజరు కావాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి అర్జీలు ఇచ్చేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వస్తారని, అన్ని శాఖల అధికారులు హాజరైతే అప్పటికప్పుడే కొన్ని తేలికపాటి సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శాఖ అధికారి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

30 వార్త వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధే ఆశయంగా
ప్రభుత్వాలకు - ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ...
అలుపెరుగని పోరాటం సాగిస్తూ...
30వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
తెలుగు జాతీయ దిన పత్రిక వార్త యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్ట్ మిత్రులకు మా హృదయపూర్వక
శుభాకాంక్షలు...
08626 247477
ఇండియన్‌ఆయిల్ IndianOil
Indane
శ్రీ మాలకొండ స్వామి ఇండేన్ గ్రామీణ విత్రాక్ - జలదంకి.
పులుగుంట మధుమోహన్ రెడ్డి

## బ్రహ్మేశ్వరాలయంలో వైభవంగా కలశ ప్రతిష్ట, మహాకుంభాభిషేక ఉత్సవం



నెల్లూరు,ఏఫ్రిల్12 ప్రభాతవార్త-విద్య ఆదివారం నగరంలోని స్ధానిక హరినాధపురంలోని శ్రీ వరసిద్ది వినాయక సుబ్రహ్మ ణ్యేశ్వర పార్వతీ సమేత బ్రహ్మేశ్వ రాలయంలో నూతన రాజ గోపుర శిఖర కలస ప్రతిష్టాపన, మహా కుంభాభిషేక మ హోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. కంచి కామకోటి పీఠం ఆస్థాన సిద్దాంతి శ్రీ విజయ సుబ్రహ్మణ్య స్వామి నూ తన శిఖరంపై కలిసప్రతిష్టాపన గావించగా శ్రీ సుభగానంద స్వామి వారు మహా కుంభాభిషేకాన్ని శాస్రోక్తంగా నిర్వహించారు. ఆలయన ప్రదాన అచ్చకులు గాడేపల్లి ప్రశాంత్ శర్మ నేతృత్వంలో విచ్చిన రుత్వి కులు వేద మంత్రాలు, మంగళవా యిద్యాల, మధ్య కలిస ప్రతిష్టాపన వేడుకగా సాగింది. ఆలయ కమిటి చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మూడు రోజులు పాటూఆలయంలో ఉంటూపూజల్లో పాల్గొన్నారు. వేమిరెడ్డి మాట్లాడుతు ఈ ఆలయ కార్యక్రమాల్లో పాలొని విజయవంతం చేసిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ గోపుర కలశప్రతిష్టలో పాల్గొనటం ఆ భగవంతుని ఆశీఆర్వాదంగా భావిస్తున్నా మన్నారు. 2018లో స్ధానికులు, ఆలయ పాలకమండలి ముందు కువచ్చి ఆలయ నిర్మాణ పనుల్లో సహాయసహకారాలు అందించటం జరిగిం దన్నారు. అందరి సహకారంతో మూడురోజుల కార్యక్రమాలు విజయంతంగా జరగటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరి శివాలయం శంకుస్ధాపన





కలిగిరి, ఏప్రిల్12ప్రభాత వార్త మండల కేంద్రమైన కలిగిరిలో శివాలయం శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం మద్యాహ్నం 11.54 నిమిషాలకు జరిగింది. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, గ్రామ పెద్దల చేతుల మీదుగా స్వామి వారి ఆలయం శంకుస్ధాపన కార్యక్రమం జరిగింది. ముందుగా ఆల యంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు ఆగమపండితులు శాస్రోక్తంగా నిర్వహించారు. శివాలయంకు చేరు కున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శంకుస్ధాపన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. శ్రీ పర్వతీ వర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ శంకుస్ధాపన కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంబించారు. అదే విధంగా గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్న ఈ కార్యక్రమాన్ని ఆగమ పండితులు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివపార్వతుల ఆశిస్సు లు అందరిపై వుండాలని, ఆలయ నిర్మాణం అత్యంత వేగవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

## వార్డు సభ్యులకు ఘన సన్మానం



కోవూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీకి సంబంధించి ఇప్పటి వరకు సర్పంచ్‌గా పనిచేసి ఈ నెల 2వ తేది పదవీ కాలం ముగిసిన వై. విజయలక్ష్మి తన సహచర వార్డు స భ్యులందరినీ ఆదివారం తన నివాసం లో ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల పాటు సహచర వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి తనకెంతో సహకరించారన్నారు. వారందరి సంపూర్ణ మద్దతు, అధికారుల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అనంతరం వార్డు సభ్యులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సుమిత్రమ్మ, మాజీ ఉప సర్పంచ్ మోషా, ఉన్నారు.

## విహా దంత వైద్యశాలను ప్రారంభించిన డాక్టర్ ప్రభాకర్ నాయుడు



కావలి,ఏఫ్రిల్12ప్రభాతవార్త కావలి క్రిస్టియన్‌పేట ఒకటవ లైన్‌లో దంత వైద్య నిపుణులు డాక్టర్ గోట్టిపాటి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విఆ దంత వైద్యశాలను ప్రజా వైద్యులు, మాజీ మున్సి పల్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ఆదివారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సం దర్భంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడుకు డాక్టర్ ఉద య కిరణ్ దంపతులు పూల బోకే అందజేసి ఘన స్వాగతం పలికి దుశ్యాలువాలతో,పూలమలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం డాక్టర్ గోట్టిపాటి ఉదయ్ కిరణ్ దంపతులను డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడారు. కావలి పట్టణంలో ఇంతవరకు రూట్ కెనాల్‌లో, ఇంఫ్లాంట్ సెంటర్ లేదని అనుభవజ్ఞులైన డాక్టర్ గోట్టిపాటి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అన్ని పరికరాలతో కూడిన డెంటల్ వైద్యశాలను ఏర్పాటు చేయడం సంతోషంగా వుందన్నారు. ఈ వైద్యశాలలోని సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మనవ రవిచంద్ర, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మాకినేని మాల్యాద్రీ నాయుడు, బొట్లగుంట హరిబాబు వున్నారు.

## గుమ్మలదెబ్బ కాలనీలో గ్రామ సందర్శన



కోవూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు గుమ్మలదెబ్బ కాలనీలో గ్రామ సందర్శన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ మన్యం సతీష్ మాట్లాడుతూ మన సంఘంలో మనవాళ్లు అందరూ ఐకమత్యంగా ఉండలని ... నిరుపేదలు ఎవరైనా చనిపోతే వారికి 5000 రూపాయలు మట్టి ఖర్చులు అందజేసే ప్రోగ్రామ్ గురించి, ఆరోగ్య బాగా లేకపోతే నిరుపేద దేవాంగులకు గ్రూపు ద్వారా ఫండ్ రైజింగ్ చేసి వారికి పైకం అందజేసేఆరోగ్యమస్తుప్రోగ్రాం గురించి, మరియు సంఘంలో జరుగు పలు కార్యక్రమాలపై వారికి తెలియజేయడమైనది. గౌరవ అధ్యక్షులు పముజుల నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కొండా మాధవయ్య, కోశాధికారి వార్తా రాజేంద్ర ప్రసాద్ సంయుక్త కార్యదర్శి పులి సురేష్ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ తాళ్ల నరసింహ స్వామి , రాష్ట్ర సహాయ కార్యదర్శి సపరం మల్లికార్జునరావుగారు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదన ఉద య భాస్కర్ , ఎర్ర ధనుంజయ , గౌరవ సలహాదారులు కన్న బ్రహ్మయ్య ,మీడియా ఈ భాగం కార్యదర్శి అధ్యక్షులు గుంటూరు వేణుగోపాల్ గారు చల్ల మురళీకృష్ణ గ్రామ పెద్దలు వార్తా శ్రీని వాసులు ,మన సంఘ కార్య వర్గ సభ్యులు గౌర బత్తిన శ్రీనివాసులు , దేవాంగ ఆత్మీయులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది.

## ఘనంగా ముక్కాల వివాహమహోత్సవ వేడకలు



నెల్లూరు,ఏఫ్రిల్12 ప్రభాతవార్త-విద్య ఆర్య వైశ్య నేత,తెలుగుదేశం పార్టీ నాయకుడు, నుడా మాజీ చైర్మన్, సింహపురిస్టోర్స్ ఫౌండే షన్ అధ్యక్షులు ముక్కాల ధ్వారకానాధ్ తన యుడు ముక్కాల ప్రేమ్ విహాహ మహోత్స వ వేడుకలు ఆదివారం నెల్లూరు జిల్లా మైపాడు ప్రాంతం క్రిష్టాపురంబీచ్‌లోని సముద్ర రిసార్ట్ ల్యాండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడ కల్లో రాష్ట్రంలోని ప్రముఖ ఆర్యవైశ్యులు, రాజ కీయ ప్రముఖులు, పురవాసులు, పెద్ద సంఖ్య లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదిం చారు. ఈవేడకల్లో తూర్పు రాయలసీమ ఉపాద్యాయ ఎమ్మెల్సీ,వైకాపా నెల్లూరు నగర ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ముక్కాల ప్రేమ్, ప్రణితలను ఆశీర్వదించారు. ముక్కాల ద్వార కానాధ్ మాట్లాడుతు తన కుమారుడు వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ మంత్రి సోమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అమర



కావలి, ఏఫ్రిల్12ప్రభాతవార్త మాజీ మంత్రి, సర్వే పల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో కావలి పట్టణ టీడీపి మాజీ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బ రాయుడు గుప్తా, ఆయన తనయుడు విగ్నేష్, మిత్రు డు భవనాశి సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం 2000 సంవత్స రం నుండి 2020 వరకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సంభందించి న వివిధ దినపత్రికలలో ప్రచురితమైన పేపర్ క్లిప్పింగ్స్ బైండింగ్ బుక్ రూపంలో అందంగా తీర్చిదిద్ది బహుకరించడం జరిగింది. సోమిరెడ్డి అమరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. అనంతరం పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది.

## గాయని ఆశా భోస్లే మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు



కావలి,ఏఫ్రిల్12ప్రభాతవార్త ప్రముఖ లెజెండరీ గాయని లతా మంగేష్కర్ సోదరి ప్రముఖ బాలివుడ్ గాయని ఆశా భోస్లే ఆదివారం ముంబై బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారనే విషాద వార్త యావత్ సంగీత ప్రపంచాన్ని కలచివేచిందని కావలి ఉమెన్ ఫోర్స్ కమిటీ సభ్యులు సి.శారద, జి. కళ్యాణీ, ఎం.పార్వతీ శంకర్, ఎస్‌కె ఫాతిమా, ఎస్‌కె నూర్జహాన్, ఎం. కవిత, టి. విద్యావతిలు ఆదివారం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆశ భోస్లే తన సోదరి ప్రముఖ బాలి వుడ్ లెంజెండరీ గాయని లతా మంగేష్కర్ వలనే 92 ఎళ్ళ వయస్సు లో శ్వాసకోశ సంబంధిత సమస్య కార్డియాక్ అరెస్టుతో మరణించారని వెలువడిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించిందని తెలియచేశారు. గత శనివారం సాయంత్రం ఆమెను బ్రీచ్‌క్యాండీ ఆసుపత్రిలో ఆమె మనుమరాలు చేర్చగా చికిత్స పోం దతూ ఆమె మృతి చెందడం జరిగిందన్నారు. 12000ల పాటలను ఇరవై భాషల్లో గానం చేసిన ఆశా భోస్లే దాదాసాహేబ్ ఫాల్కే అవార్డు గ్రహిత అన్నారు. ఆమె మరణం తీరని లోటు అని భవిష్యత్ తరాలకు లతా మంగేష్కర్‌తో పాటు ఆమె దిక్చూచిగా నిలుస్తారన్నారు. ఆశాభోస్లే గానం చేసిన పాటలే ఆమెను సజీవంగా నిలబెడతాయాని, యువత సాంస్కృతిక అంశాల్లో కూడా అభిరుచి పెంచుకోని గోప్ప ప్రతిభ చూపి అమర గాయకుల లోటును భర్తి చేయాలని కోరారు.